




18వ సంవత్సరం
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,30 మార్చి 2025 | 8 పేజీలు


# పేదల సంక్షేమమే టిడిపి ఎజెండా

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి పార్ధసారథి
- నూజివీడులో ఎన్టీఆర్ విగ్రహాల ఆవిష్కరణ
- కనుల పండగగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**నూజివీడు,మేజర్‌న్యూస్:** సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.రాజకీయంగా బీసీల తలరాతను మార్చి రాజ్యా ధికారాన్ని అందజేసిన చరిత్ర టిడిపి దేనిని అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని నూజివీడులో మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో శనివారం నాడు ఘనంగా జరిగాయి.పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహాలను నూజివీడులో ఆవిష్కరించారు. శనివారం రాత్రి

- తరువాయి 2లో..

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : మంత్రి పార్ధసారథి



**ఏలూరు/నూజివీడు, మేజర్‌న్యూస్** :తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదినంసందర్భంగా రాష్ట్ర గృహనిర్మాణశాఖ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్ధసారధి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు

- తరువాయి 2లో..

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్** :జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాదిశుభా కాంక్షలు తెలిపారు. తెలుగు వారి తొలిపండగ అయిన ఉగాదిని జిల్లా ప్రజలు ఆనందంతో నిర్వహించుకో వాలని ఆకాంక్షించారు. శ్రీవిశ్వవసు నామ సంవత్సరంలో ప్రతిఒక్క కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, వెల్లువిరియాలని కోరారు.

## పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ ఉగాది శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్‌న్యూస్** :కొత్త దనాన్ని తీసు కొస్తూ ఉగాది పర్వ దినం వచ్చేసింది. ఈ ఉగాది ప్రతి ఒక్కరికీ సుఖ సంతోషాలు ప్రసాదించాలని భగ వంతుడిని కోరుకుంటున్నాను. కొత్త తెలుగుసంవత్సరంలో అందరి జీవితా ల్లో వెలుగులు

- తరువాయి 2లో..

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

– అప్పలనాయుడు



**ఏలూరు,మేజర్‌న్యూస్** : రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ఏలూరు నియోజకవర్గ ప్రజలకు, కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభా కాంక్షలు

- తరువాయి 2లో..




# పండగ వాతావరణంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఉండి,మేజర్‌న్యూస్ :** ఉండి మండలంలోని ఉండి ఎన్ఆర్‌పి అగ్రహారం, కోలమూరు,కలిగొట్ల వాండ్రం తదితర 19గ్రామాల్లోనూ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గ్రామ గ్రామాన గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో పండగ వాతావరణం లో శనివారం ఘనంగానిర్వహించారు.ముందుగాపార్టీజెండాలను ఆవిష్కరించి అనంతరం మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈసందర్భంగా ఎన్ఆర్‌పి అగ్రహారం,ఉండి పెద్ద వంతెన సెంటర్లో పార్టీ స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కిన్నిరవెంకన్న , సూరవరపు వెంకటాచార్యులు, కాగిత మహంకాళి,అబ్రహం, తదితర నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా కూడు గూడు గుడ్డ అనే నినాదంతో అన్న నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో నీటి సంఘం వైస్ చైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు,కాగిత బుజ్జి,కరిమెరక శ్రీనివాస రావు,కరిమెరక సత్తిపండు,కర్రీ విజయలక్ష్మి శ్రీనివాస్,పెద్దింటి నాగలక్ష్మి, పెద్దింటి బాబు, మలువలస రవీంద్ర,పాకలపాటి రామరాజు,ఎన్ఆర్‌పి అగ్రహారం ఉపసర్పంచ్ మొగ్గళ్ళ సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ అగ్రహారం సీనియర్ నాయకులు,రామచంద్రరావు, గురుగుబిల్లి బాబురావు,బురుడి సురేష్‌బాబు,కొత్తకోట అనిల్ కనకారావు, బురిడి లోకనాథం, మునుకోలు గోపాలం,బాలాజీ,కార్యకర్తలు ,నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎర్ర కాలువ జలాశయంలో స్నానానికి దిగి ఇద్దరు మృతి







**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం మండలం శ్రీ కరాటం కృష్ణమూర్తి ఎర్ర కాలువ జలాశయం కుడికాలువలో శనివారం జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు స్నానానికి దిగి మృతి చెందిన విషాధ సంఘటన జరిగింది. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కాసరగడ వంశీ సుబ్రహ్మణ్యం (25), రామనారాయణ వంశీకృష్ణ (23) స్నానానికి దిగి మరణించారు. వీరిలో వంశీ సుబ్రహ్మణ్యం వంట మేస్త్రిగా పనిచేస్తున్నారు. రెండో యువకుడు వంశీకృష్ణ ఖాళీగా ఉన్నాడు. వీరు ఇరువురు అవివాహితులు. సంఘటన జరిగిన సమాచారం తెలుసుకొని లక్కవరం పోలీస్,రెవెన్యూ శాఖ వారు సంఘటన స్థలానికి వచ్చి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు ఇరువురి మృతి దేహాలను స్థానిక ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు : 7 మద్యం సీసాల స్వాధీనం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ శనివారం నిర్వహించిన దాడులలో పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామంలో ఎన్.కన్నయ్యఅను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రోహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలియ చేశారు.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

మొదటిపేజి తరువాయి

తెలియజేస్తున్నామని ఏపీఎస్ఆర్టీసీ జోనల్‌చైర్మన్‌రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. జనసేన,తెలుగుదేశం,బిజెపి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు, విద్యార్థిని విద్యార్థులకు, పెన్షనర్లకు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, కార్మిక, కర్షకులకు,వాణిజ్య వ్యాపారస్తులకు, ప్రతి ఒక్కరికీ కూడా పేరుపేరునా శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని,కొత్త సంవత్సరంలో అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనిఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు.

### హక్కులు కాపాడుకునేందుకు ప్రతివారు కృషి చేయాలి : పెండ్ర వీరన్న



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** భారత రాజ్యాం గంలో కల్పించిన హక్కులను కాపాడు కునేందుకు ప్రతివారు కృషి చేయాలని మాజీ ఎంబీసీ కార్పొరే షన్ చైర్మన్ పెండ్ర వీరన్న అన్నారు. శనివారం మండలంలోని సీతారాంపురంలో పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన పౌర హక్కుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మానవ హక్కుల కోసం నిరంతరం కృషిచేసి ప్రతి నిరుపేదవాడు వారి హక్కుల కోసం మాట్లాడే హక్కును కల్పించారన్నారు. యానాది సామాజిక వర్గం విద్యాపరంగా ఆర్థికపరంగా సామాజికపరంగా ఆరోగ్యపరంగా ఎదగాలంటే విద్య ఒక్కటే ప్రధాన మార్గమని ఆయన అన్నారు, అధికా రులు ఈ సామాజిక వర్గాల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని వారి సమస్యల మీద ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆయన సూచించారు,గత జిల్లా కలెక్టర్గా పనిచేసిన ప్రశాంతి ఈ సామాజిక వర్గాలను అన్ని రకాలుగా ఆదుకోవడం కోసం ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, మళ్లీ ఆ రకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని అధికారులను మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ గ్రామ సర్పంచ్ దొండపాటి వెంకట్,సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీధర్, వీఆర్వో నాగేంద్ర, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ ఉగాది శుభాకాంక్షలు

మొదటిపేజి తరువాయి

నింపాలి.ఈ సంవత్సరం మొత్తం ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విశ్వావసు నామ ఉగాది పర్వదినం తెలిపారు.

## ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ వేడుకలు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్ వద్ద శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపక నాయకుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ క్రమంలో ఇమ్మడి రత్నాజీ, మట్టపర్తి రూపేష్ కుమార్, కూరాకుల బుజ్జి, గువ్వల మావుళ్ళరావు, వీసం నాగబాబు, గుడిమెట్ల గంగాధరరావు, పాకనాటి శ్రీమన్నారాయణ, రామారావు,పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే టిడిపి ఎజెండా

మొదటిపేజి తరువాయి

స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చెయ్యాలన్న సంకల్పంతో, బీసీలను వెన్నెముకగా పెట్టుకుని ఎందుకు సాగుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.స్వర్ణాంధ్రప్రదేశ్ కలలను సహకారం చేసుకోవడానికి రాష్ట్రంలోని ప్రతి కార్యకర్తలు చంద్రబాబుకు సహకారం అందించాలని కోరారు. తెలుగువాడి ఆత్మగౌరవం అనే నినాదంతో, ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అన్న మూలాలపై టిడిపి ఆవిర్భవించిందని తెలిపారు.భవిష్యత్తులో సామాజిక ధర్మాన్ని పాటిస్తూ ముందుకు సాగుతాం అని స్పష్టం చేశారు. అనుభవం, యువ రక్తం కలబోసి ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు .ప్రజల తీర్పును అగౌరవపరుస్తూ ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు విమర్శించారు. ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనలో అన్ని వర్గాల ప్రజలు పలు ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే సత్తా ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉందని అన్నారు. అనగారిన వర్గాలకు, వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ, నాయకుడు లోకేష్‌కు అండగా ఉందామని టిడిపి శ్రేణులకు పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ టిడిపికి రాష్ట్రంలో ఒక బలహీన వర్గానికి చెందిన నాయకుడైన పల్లా శ్రీనివాసరావు కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చిన నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు.కేవలం 20 రోజుల ముందు నూజివీడు సీటును చంద్రబాబు నాయుడు ప్రకటిస్తే నూజివీడు ప్రజలు నన్ను అక్కున చేర్చుకొని ఘనవిజయంతో గెలిపించాలని, నూజివీడు ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నానని అన్నారు. పెనుమలూరు నియోజకవర్గం నాకు రాజకీయంగా జన్మ ఇస్తే, నూజివీడు నాకు పునర్జన్మ ఇచ్చిందన్నారు. అడుగడుగున అవమానాలు పొందిన నాకు ధైర్యం చెప్పిన తండ్రి లాంటి వ్యక్తి చంద్రబాబు అని తెలిపారు.చంద్రబాబు నాయుడును గత వైసీపీ ప్రభుత్వం అరెస్టి చేసినప్పుడు మన రాష్ట్రంతో పాటు ప్రపంచలోని 130 దేశాలు తమ నిరసన గళంను తెలిపాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు గని వీరాంజనేయులు, శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ రావు,సొంగ రోషన్ కుమార్ తదితరులు ప్రసంగించారు.

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

మొదటిపేజి తరువాయి

నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖ సంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.తెలుగువారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ విశ్వవసు నామ సంవత్సరం అంతా శోభయమానంగ వెరిజిల్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఈ సంవత్సరం అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాధించాలని తెలిపారు. రైతులు ఆనందంతో పాడిపంటలతో వర్ధిల్లాలన్నారు.ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

# మహనీయుడు ఎన్‌టిఆర్ : ఎమ్మెల్యే చింతమనేని





**పెదవేగి.మేజర్‌న్యూస్:** టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ ఎన్టీరామారావు మహనీయుడని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ వేడుకలు పెదవేగి మండలంలో శనివారం ఘనంగానిర్వహించారు.ప్రతిగ్రామంలోనూఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. దుగ్గిరాలలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ పతాకాన్ని ఏగురవేసి,ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించిన చింతమనేని మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావంతోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశకు ప్రపంచస్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. ఢిల్లీ బానిసత్వం కింద నలిగిపోతున్న ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, ఢిల్లీ ' వీదుల్లో గర్వంగా తలెత్తుకు తిరిగేలా చేసిన మహా మనీషి ఎన్టీఆర్ అని ఆ గౌరవాన్ని కొనసాగించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు మరింత కృషి చేస్తున్నారని ప్రభాకర్ పేర్కొన్నారు.విజయరాయిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు దారిబోయిన సత్యనారాయణ, రావిపాటిపిచ్చియ్య చౌదరి, బిర్లంగిపెదులు,ఈడ్పుగంటి గిరిబాబు, వీరంకి నాగరాజు, షేక్ హుస్సేన్,మంత్రి శ్రీమపెదవేగిలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాతా శ్రీరామ్మూర్తి,సీనియర్ నాయకుడు తాతా సత్యనారాయణ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పి ంచారు.పార్టీ నాయకులు కంచిన మోహనరావు,యశ్వంత్ సత్యనారా యణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.బాపిరాజుగూడెం, లక్ష్మీపు రం, వేగివాడ ముందూరు తదితర గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు బొప్పన సుదాకర్, తాకనకరాజు, రంగారావు, కొనకళ్ల శివమణి, మారు రవికుమార్,వందిసూర్యచంద్రరావు, బలుసు శ్రీనివాస చౌదరి, సుజాన్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కొరకే ఆవిర్భవించిన టీడీపీ





## ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** పేద ప్రజల సంక్షేమంతోపాటు, అన్ని వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందించెందుకే టీడీపీ పార్టీ ఆవిర్భవించి మహావృక్షం అయిందని ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు.శనివారం టీడీపీ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని వసంత వాడ,మద్దిగట్ల గ్రామాలలో పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాలను ఏకం చేస్తూ పీడిత ప్రజల పక్షాన నిలిచి నందమూరి తన జీవితం అంకితం చేశారని పేర్కొన్నారు.పార్టీ స్థాపించిన అతి కొద్ది సమయంలోనే అధికార పీఠం చేపట్టి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు.అదే బాటలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేయడం రాష్ట్ర ప్రజల అదృష్టమని ముఖ్యంగా పోలవరం నిర్వాసితుల ప్రతీ సమస్యను తన సమస్యగా భావించి ఆర్ అండ్ ఆర్ వేగవంతం చేశారని కొనియాడారు. ప్రతీ నిర్వాసితుడికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించి తీరుతామని తెలిపారు.మండల పార్టీ నాయకులు ,కార్య కర్తలు నందమూరి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అమరవరపు ఆశోక్ ఆధ్వర్యంలో రేపాక గొమ్ము గ్రామానికి చెందిన పొన గంటి హరిబాబు ను పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శాఖమూరి సంజీవులు,ఉపాధ్యక్షులు కురిమెళ్ళ సుధాకర్,కొమ్మన వేంకటేశ్వర రావు,కె.రాధాకృష్ణ,కె.ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టండి : సీపీఐ మాస్ లైన్



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడి నిరుపయోగంగా మారి ఏడాది కావస్తున్నా నేటి వరకు ఆంద్రా,తెలంగాణ రాష్ట్రాలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టక పోవడంతో పంటలకు సాగునీరు లేక నష్ట పోతున్నారని సీపీఐ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె గౌస్ పేర్కొన్నారు.శనివారం ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు 85,15 శాతాలు గా నిధులు కేటాయించి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి వచ్చే ఖరీఫ్ సీజన్ కు సాగు నీరు అందించే లా చర్యలు తీసుకోవాలని కోరారు.యస్ టి కమిషన్ సభ్యులు ఇటీవల ప్రాజెక్టు ను సమీక్షించి వెళ్లారని తెలిపారు.సాగునీరు లేక గిరిజన రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఈ సమావేశంలో సిరికొండ రామారావు,ముత్యాల రావు,రాంబాబు,లక్ష్మయ్య,నాగేశ్వర రావు,భాస్కర్ పాల్గొన్నారు.

# వైభవంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు





తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ఎన్నో సంక్షోభాల నడుమ సంక్షేమాలు నిర్వహిస్తున్న కుటుంబ ప్రభుత్వానికి బాసటగా నిలవాలి అని కార్యకర్తల ప్రతిపాదించారు. అందరికీ నామినేటెడ్ పదవుల దక్కకపోవచ్చు, అందర్నీ సంతృప్తిపరిచే విధంగా పదవులు ఇవ్వడం జరుగుతుంది. కూటమితో కలిసి ప్రయాణిస్తుండడం వల్ల పూర్తిస్థాయిలో ఆసవహులకు పదవులు ఇవ్వలేకపోతున్నాము.

రానున్న కాలంలో మరికొందరికి అవకాశం కల్పిస్తామని తెలియజేశారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ బొమ్మకు పూలమాలవేసి, జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం సీనియర్ నాయకులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొర్రెల శ్రీధర్, దాసరి అప్పన్న, కిలపర్తి వెంకట్రావు రూరల్, పట్టణ మరియు పెంటపాడు మండలం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ముదినేపల్లిలో ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం





**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముదినేపల్లి మండలంలో నాయకులు ,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వడాలి గ్రామంలో కైకలూరు నియోజకవర్గం టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు,ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్, పెదపాలపర్రులో పార్టీ మండల కన్వీనర్ చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి,అల్లూరులో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు దావు నాగరాజు, శ్రీహరిపురంలో సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు,సింగరాయపాలెంలో మండలపార్టీ కార్యదర్శి బొంగు రవికుమార్ , గురజ , వైవాక పలు గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించి స్వీట్లు పంచారు. నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌంజీపాడులో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం మౌంజీపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామా రావు గారి విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు నెక్కలపూడి శ్రీరామమూర్తి, ఇన్ చార్జ్ సర్పంచ్ ఆలపాటి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 1కి 10వ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్ష వాయిదా



ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ : ఈనెల 31న జరగాల్సిన పదవ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షను రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటికి వాయిదా వేసినట్లు ఎంఈఓ కే నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమా చారాన్ని ప్రతి పదో తరగతి విద్యార్థిని , విద్యార్థులు వారి తల్లిదండ్రులు గుర్తించాలని సూచించారు.

## శ్రీవారి సేవలో శ్రీ చంద్ర కాళీ ప్రసాద్ మాతాజీ



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రమోణ్యక్షేత్రమైన ఆలయానికి శనివారం ఉదయం శ్రీ కాళీ వనాశ్రమము ఆశ్రమ పీఠాధిపతి యోగిని శ్రీ చంద్ర కాళీ ప్రసాద్ మాతాజీ విచ్చేశారు. మాతాజీ కి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతోస్వాగతం పలకగా స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలు అందించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.

# ఇళ్ల స్థలాలు కేటాయించాలి

– తహసిల్దార్‌కి వినతిపత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు స్వంత గృహం లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇళ్లులేని నిరు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కూటమి సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తహశీల్దార్ మాతా సునీల్ కుమార్ కు ఇళ్ల స్థలాలకు ఆర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇళ్ళు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయిస్తామన్న వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు దాటిందని, ఇళ్ల స్థలాలపై సిపిఐ గత ఐదు నెలలుగా ఊరూరు ఆందోళనలు చేస్తున్నామని ముప్పాళ్ళ గుర్తు చేశారు. గృహ నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పేదవాడికి ఇంటి స్థలం అందేవరకు సిపిఐ అండగా ఉంటుందని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆందోళనలు నిర్వహిస్తామని, వచ్చే నెల 2న కలెక్టరేట్ వద్ద ఆందోళనలు చేపడతామని, అప్పటికి ప్రభుత్వం దిగిరాక పోతే ఇళ్ల స్థలాల సాధన సమితి ఏర్పాటు చేసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో బ్రతుకుతున్న పేదలు అద్దెలు కట్టుకోలేదు పోతున్నారని వారికి సత్వరమే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్, పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సికిలే పుష్పకుమారి, మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షురాలు వడ్డాది మేరీ, కార్యదర్శి నాగరాజు నాగలక్ష్మి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుందర్ ఇళ్ళ స్థలాల అర్జీదారులు పాల్గొన్నారు.

# పి-4 కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున భాగస్వామ్యం





## అధికారులకు జెసి రాహుల్ కుమార్ ఆదేశం

**భీమవరం,మేజర్‌న్యూస్ :** అమరావతిలో ఆదివారం జరిగే పి-4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున భాగస్వామ్యం ఉండేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి ఆదివారం అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న పి-4 కార్యక్రమానికి పశ్చిమ గోదావరి జిల్లా నుండి రైతులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు జిల్లా నుండి హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వ్యవసాయ, డిఆర్‌డిఎ, పరిశ్రమల, మత్స్య, ఎస్సీ, బీసీ, సంక్షేమ, మెప్మా, విద్యాశాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు,ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించనున్న పి-4 కార్యక్రమానికి హాజరయ్యే వారికిఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వారికి త్రాగునీరు, అల్పాహారం, భోజనం తప్పనిసరిగా అందించాలని అన్నారు. వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బస్సుల్లో త్రాగునీటితో పాటు, ఓ ఆర్ ఎస్, మజ్జిగ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం, ఉండి, నియోజకవర్గాల నుండి రెండు బస్సులు చొప్పున, ఆచంట నియోజకవర్గం నుండి ఒక బస్సు మొత్తం 13 బస్సులను స్థానికంగా తెలియజేసిన పాయింట్ నుండి బయలుదేరడానికి సిద్ధం చేయాలన్నారు.

ఉదయం10:30కి బస్సులు బయలుదేరేలా చూసుకోవాలని మధ్యాహ్నం 2.30 గంటల లోపుగా అమరావతి చేరుకునేలా అధికారులందరూ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి బస్సులో ఒక లైజనింగ్ ఆఫీసర్, ఒక ఏఎన్ఎం, ఒక కానిస్టేబుల్, డిఆర్డిఏ నుండి ఒక సి.సి తప్పనిసరి వెళ్లాలని అన్నారు. బస్సులు బయలుదేరిన సమయంనుండి తిరిగి మరల వచ్చేవరకు సంబంధిత శాఖల అధికారులదే పూర్తి బాధ్యత అన్నారు. సంబంధిత శాఖ అధికారులు అందరూ సమన్వయంతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డిఈఓ ఇ.నారాయణ,జిల్లా లేబర్ ఆఫీసర్ ఏ.లక్ష్మి, సిపిఓ కె.శ్రీనివాసరావు, జిల్లామత్స్యశాఖ అధికారి ఆర్‌విఎస్ ప్రసాద్, ఏపీఎస్ ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ బాలసుబ్రమణ్యం, ఏపీ డి శ్రీనివాస్, మెప్మా డిస్టిక్ కోఆర్డినేటర్ సిహెచ్ నాని బాబు, డిటిఎం.సన్యాసిరావు, భీమవరం వన్ టౌన్ ఎస్ఐ ఎం.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు

నరసాపురం,మేజర్‌న్యూస్:మండల న్యాయ సేవాధికారసంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి ఆర్ వరలక్ష్మి హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ""పోక్సో " చట్టంలో 18 సంవత్సరాలు లోపు బాలబాలికలు అందరు కూడా కొన్ని కొన్ని సందర్భాల్లో దగ్గర వాళ్ళు గాని దూరం చుట్టాలు గాని తెలిసినవారు గానీ తెలియనివారు గాని అనేక రకాలుగా పిల్లలను లోబరచుకొని వారిపై లైంగిక దాడి చేస్తున్నారన్నారు. అదే విధంగా సోషల్ మీడియా సెల్ఫోన్ ద్వారా యూట్యూబ్ ద్వారా పిల్లలను నేరాలకు ప్రేరేపిస్తున్నదని 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక దాడులు చేసే వారికి వారు చేస్తున్నది నేరం అని తెలియక వారి యొక్క మానసిక స్థితి కూడా సరిగ్గాలేనివిధంగా వారు అనేక రకాల ప్రలోభాలకు లోనై లైంగికదాడులకు పాల్పడుతున్నారని అన్నారు. కొంతమంది తల్లిదండ్రులు ఆర్థిక పరిస్థితులు వలన ఇతర ప్రాంతాలకు ఉద్యోగాల నిమిత్తం వెళ్లే క్రమంలో తమ పిల్లలను తెలిసిన వాళ్ళ దగ్గర ఉంచి చదువు నిమిత్తం ఉంచడం వలన ఆ పిల్లలను సంరక్షించవలసిన వారే వారిపై లైంగిక దాడులు చేస్తున్నారని దీనికికారణం తల్లిదండ్రులకు పిల్లలకు చట్టాలపై సరైన అవగాహన లేక చదువు లేక సమాజంలో వారికి జరిగిన అన్యాయాన్ని గాని అవమానాలు




గాని పోలీస్ కంప్లైంట్ ద్వారా కోర్టు ద్వారా న్యాయం జరుగుతుందని తెలియని వారు ఎంతో మంది ఉన్నారు అన్నారు. ప్రతి సభ్యురాళ్లకి""పోక్సో ""చట్టంపై అవగాహన కల్పించి అందరికి తెలిసే విధంగా చేయాలని వరలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. అంజయ్య, పట్టణ మహిళా సబ్ ఇన్స్పెక్టర్ సి. హెచ్.జయలక్ష్మి, ప్యానెల్ లాయర్ పద్మజ, న్యాయవాది టి.వెంకటేశ్వం రావు, మెప్మా మేనేజర్ ఎన్.రత్నాకర్, కమ్యూనిటీ ఆర్గనైజర్ కృష్ణ ప్రసాద్, డ్వాక్రా మహిళలు, లీడర్లు పాల్గొన్నారు.

# సమాజంలో అసమానతలు తొలగించే పార్టీ టిడిపి





ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:**మండలంలోని మారంపల్లి గ్రామంలో43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజుగారు హాజరై తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రాముడికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించిన ఏకైకపార్టీ తెలుగుదేశంపార్టీ అని అన్నారు. గ్రామంలోని ఎంజిఎన్ ఆర్.ఇ.ఎస్ నిధులు 1కోటి 20 లక్షల రూపాయలుతో నిర్మించిన సిమెంట్ రహదారిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ దేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆంద్రు అనిల్,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాదెళ్ల సురేంద్రనాథ్ చౌదరి, గ్రామ సర్పంచ్ పాతూరి విజయరాధా గాంధీ, సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ,మాజీ ఎంపిపి యేపూరి దాలయ్య, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, వీరాస్వామి చౌదరి జడ్పిటిసి చిగురుపల్లి శ్యామ్యులు ,మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను,మద్రాసు రాము,ముత్తింటి సత్యనారాయణ, మట్టపర్తి రూపేష్ కుమార్, రేగంటి రాంబాబు,నాదెళ్ల వేణు,మండల పరిషత్ అధికారి ప్రకాష్,మండల ఇంజనీరింగ్ అధికారి వెంకటేశ్వరరావు,గ్రామ సర్పంచ్ పాతూరి విజయరాధా గాంధీ,గ్రామ కార్యదర్శి నారాయణ, ఎస్సై సుధీర్,మండల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** అంబరు పేటలోని ముస్లిం ప్రార్థన ఆలయంలో శనివారం సాయంకాలం నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందుకు టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో, నిష్టతో రంజాన్ నిర్దేశిత కార్యక్రమాలు పూర్తి చేసుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులను అభినందించారు. ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పలు పథకాలను రూపొందించి అమలు చేస్తుందని, వాటి సేవలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కొనసాగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## రెండున మామిడి తోట వేలంపాట

**కుకునూర్. మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పెదరాయ గూడెం గ్రామపంచాయతీలో గల వెంకటాపురంలో ఆర్ అండ్ ఆర్ ప్రభుత్వ భూమిలో ఉన్న 18 కుంటల మామిడి తోట ను ఈనెల రెండున్న పెదరాయగూడం పంచాయతీ పరిధిలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు

## ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన న్యాయమూరి



**నరసాపురం,మేజర్ న్యూస్:** ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. వరలక్ష్మి శనివారంస్థానిక ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు. జైల్ ముద్దాయిలకు సంభందిత పోలీస్ వారి నుండి తదుపరి వాయిదాలు తెలుస్తున్నది లేనిదీ, ఉచిత న్యాయ సలహాదారు లు పనితీరును, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుల పనితీరును సబ్ జైల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలను ముద్దాయిలకు అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాదారులు జైల్ ముద్దాయిలకు అందించే న్యాయ సహాయం పై ఆరా తీశారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. జైల్ ముద్దాయిలకు నియమించబడిన ఉచిత న్యాయ సలహాదారుల ందరూ భాధ్యతగా పని చేయాలని ఈ సందర్భంగా అన్నారు .ఉపకారాగారం పర్యవేక్షణాధికారి టి.అప్పారావు, జైల్ సిబ్బంది, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ డి.చాముండేశ్వరి, జైల్ విజిటింగ్ లాయర్, కె.శిరీష, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**భీమడోలు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం మండలంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించారు. కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు హాజరయ్యారు. దీనిలో భాగంగా భీమడోలు పంచాయతీ కార్యాలయం, గాంధీ బొమ్మ సెంటర్, సంతపేట, అంబరు పేట ఏరియాలలో నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్న గన్ని వీరాంజనేయులు టిడిపి పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు తాజా, మాజీ ప్రజాప్రతినిధులతో పాటు టిడిపి శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకల ఘనంగా నిర్వహించారు. పి రాజవరం గ్రామంలో జరిగిన వేడుకలలో రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బోరగం శ్రీనివాసరావు పాల్గొని టిడిపి జెండాను ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పి అంకంపాలెం గ్రామంలో ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం మిఠాయిలు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి నేటికీ 43 సంవత్సరాలు అవుతుందని అన్నారు. దివంగత మహానేత పార్టీకి ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయాల్లో ముందుకు వెళ్లే విధంగా అవకాశాలు కల్పించిన ఘనత అన్న ఎన్టీ రామారావుకి దక్కుతుందని అన్నారు. ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డ అందించాలి అనే సంకల్పంతో పనిచేసిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ నేటికి విజయాన్ని అందుకుంటూ ఎందరికో సేవ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత తెలుగు భాషకు ఆంధ్రజాతికి ఢిల్లీలో అగ్రస్థానం అందుకున్నామని గుర్తు చేశారు. పేదల పెన్నిది పార్టీ టిడిపి అని ఎందరో సామాన్యులను మహా నాయకులుగా తయారుచేసిన పార్టీ అని గుర్తు చేశారు. పసుపు రంగు జెండా నిరుపేదలకు అండ అనే వాగ్దానంతో పార్టీ విరాజిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి కృష్ణ. సర్పంచ్ వనమా రాంబాబు. ఎంపీటీసీ నాలి శ్రీనివాసరావు. నాయకులు గూడాపాటి పుల్లయ్య. జాస్తి సత్తిబాబు. దొంగ మురళి. వెలగల అజయ్ . ప్రత్తిపాటి మురళి. ఈడుపుగంటి రత్న మాణిక్యం. ఉండవల్లి రామకృష్ణ. ఉప్పులూరి శ్రీను. సింహాద్రి భాస్కరరావు. చిర్రి వెంకటేశ్వరావు. తోట బాలు. గద్దె సుబ్రమణ్యం. ఉండవల్లి కిరణ్. గారపాటి శ్రీను. వై శేఖర్ బాబు. నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల మదిలో సుస్థిర స్థానం సాధించిన ఎన్టీఆర్



కలిదిండి, మేజర్‌న్యూస్ : కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు 1982 మార్చి 29వ తేదీన సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళ అనే స్పూర్తితో కూడు గూడు నీడ నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి అధికారంలోకి వచ్చి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తెలుగు ప్రజల మదిలో సుస్థిర స్థానం సంపాదించారని తెలిపారు. మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్లా రాజు మాట్లాడుతూ పార్టీ పగ్గాలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు పార్టీ పటిష్టతకు కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తెలుగుదేశం పార్టీ ముందుకు నడుపుచు ప్రపంచ స్థాయిలో తెలుగుదేశం పార్టీకి గుర్తింపు తీసుకొచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోపనాతి వెంకటేశ్వరరావు బూత్ కమిటీ కన్వీనర్ తిరుమల శెట్టి ఈశ్వరపరశురాముడు తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమాని పాండురంగారావు, కోపనాతి కృష్ణ, ఒడుగు గణపతి, మోకా వెంకటరమణ, దున్నా సత్యనారాయణ, కోపనాతి రాము, తిరుమల శెట్టి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల కనీస వేతనం రూ.307

**పోలవరంశాసనసభ్యులు చిర్రి బాలరాజు వెల్లడి**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులకు హాజరయ్యే కూలీలకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో కనీస వేతనం రూ. 307గా అందనున్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు.

రాష్ట్రంలో ఏప్రిల్ 1 నుంచి పెంచిన కొత్త వేతనం అమల్లోకి వస్తుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వెల్లడించిందని తెలిపారు. ఉపాధి పథకంలో కూలీలకు కేంద్రం ఏటా కనీస వేతనం రాష్ట్రాల వారీగా ప్రకటిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సగటున రూ.260గా ఉందని ఇకనుంచి రూ. 307 రూపాయలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. నిరుపేదలకు ఆర్థిక భరోసా కలుగుతుందని బాలరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొగల్తూరు జెడ్పి హై స్కూల్ అభివృద్ధికి రూ.1.71కోట్లు మంజూరు

**- ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్**



**మొగల్తూరు, మేజర్‌న్యూస్ :** మొగల్తూరు గ్రామంలో గల జెడ్పి హై స్కూల్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 1.71కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెషి అధికారుల సమక్షంలో నిర్వహించిన, గ్రామ అభివృద్ధి సభలో, మొగల్తూరు గ్రామ ప్రజలు తమ గ్రామంలో గల జెడ్పి హై స్కూల్ అభివృద్ధికి సహకరించాలని కోరగా, ఈ విషయమై స్థానిక శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ప్రత్యేకంగా చర్చించగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో, రాష్ట్ర విద్యాశాఖ మంత్రినారా లోకేష్ వెంటనే స్పందించి, జెడ్పి పాఠశాల అభివృద్ధికి 1.71కోట్లు మంజూరు చేశారని బొమ్మిడి నాయకర్ తెలిపారు.

నర్సాపురం నియోజకవర్గం ప్రజల విన్నపం మేరకు పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ఎమ్మెల్యే నాయకర్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

త్వరితగతిన అభివృద్ధి పనులు చేపట్టి, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థిని, విద్యార్థులకు ఆధునాతన సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతికి నిరసనగా నేడు శాంతి ర్యాలీ



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ఈనెల 25వ తేదీ రాజమండ్రిలో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ర ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు పాస్టర్ వై. రూబెన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు దళిత సంఘాల నేతలు ప్రకటించారు. శనివారం పాస్టర్ రూబెన్ నివాసంలో దీనికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ ర్యాలీ మెయిన్ రోడ్, గాంధీబొమ్మ సెంటర్,పాత బజార్,పంజా సెంటర్, లూథరన్ చర్చ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకొని కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి నరసాపురం నియోజకవర్గ%శీ%, పార్లమెంట్ పరిధిలోని పాస్టర్లు,స్త్రీల సమాజంవారు,క్రైస్తవసోదరీ సోదరులు,అంబేద్కర్ అభిమానులు, దళిత నాయకులు, దళిత సంఘాల వారు పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వం వెంటనే స్పందించి దీనిపై పూర్తి దర్యాప్తు చేసి ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో,దళిత నాయకులు ఇంజెటి జాన్ కెనడి,కాకిలేటి ఆనంద్ కుమార్, అడిదెల శరత్,పాస్టర్ జాషువా, తత్తరమూడి సంజయ్,పాస్టర్ మైల బత్తుల రాజేష్, నీల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ తీసిన లఘు చిత్రానికి జాతీయ అవార్డు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:**నవీన్‌లట్ల దర్శకత్వంలో తీసిన లఘు చిత్రానికి జాతీయ అవార్డు లభించింది. ఈ సందర్భంగా మండలం ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశము కామయ్యపాలెంలో నిర్వహించారు. జంగారెడ్డి గూడెం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యుడైన నవీన్ లొట్ల స్వీయ దర్శకత్వంలో రూపొందించిన బిఏ హ్యూమన్ అనే లఘు చిత్రానికి జాతీయ స్థాయిలో అవార్డు దక్కింది, ఈ సందర్భంగా నవీన్ లొట్లకు డి ఓ పి రాజ్ కిరణ్ లకు యూనియన్ తరపున సన్మానాన్ని చేసి వారిని అభినందించారు. ఈ అవార్డు ఎంపికలో 303కు పైగా చిత్రాలు పోటీలో ఉండగా జంగారెడ్డిగూడెం యూనియన్ సభ్యుడైన నవీన్ లొట్ల తీసిన బిఏ హ్యూమన్ అనే షార్ట్ ఫిలిం కు అవార్డు రావడం గర్వించదగ్గ విషయమని యూనియన్ పెద్దలు సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి కలర్ ల్యాబ్ యజమాని చిలుకూరి సూర్య పాండురంగ గారు యూనియన్ అధ్యక్షులు గుడెల్లి రవి, వైస్ ప్రెసిడెంట్ ఆర్. సత్యనారాయణసెక్రటరీ ఎన్. శ్రీను ట్రెజరర్ దుర్గ ప్రసాద్ గౌరవాధ్యక్షులు వెంకటేశ్వరరావు గౌరవ సలహాదారులు కె.నాగ రాజు గ జాయింట్ సెక్రెటరీ వినోద్ ఆర్గనైజర్ శ్రీను పి ఆర్ ఓ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా సెక్రెటరీ ప్రదీప్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ వై సూరిబాబు మరియు యూనియన్ సభ్యులు బాలు, జాన్, నాగేంద్ర, సురేష్ నాయుడు, ఆర్కే, మిథున్ సాయి, ఉదయ భాస్కర్, సాయి, మహేష్, హేమల్, వి నాగరాజు పాల్గొన్నారు.

## నేడు పాస్టర్స్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ




**కైకలూరు, మేజర్‌న్యూస్ :** దైవజనుడు ఈనెల 25వ తేదీన రాజమండ్రి సమీపంలో డాక్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణం చేయడం అందరికీ తెలిసినదే.. ఆయన మరణానికి చింతిస్తూ ఆత్మకు శాంతి కలగాలని, పాస్టర్స్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించనున్నారు. కలిదిండి మండలంలోని పాస్టర్స్ క్రైస్తవ పెద్దలు, క్రైస్తవ నాయకులు, విశ్వాసులు సుమారు 300 నుండి 400 వరకు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ చేయనున్నారు. మధ్వాని గూడెం గ్రామం ఉప్పుటేరు వంతెన వద్ద నుండి కోరుకొల్లు సెంటర్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించునని, పాస్టర్స్ సంఘం ఒక ప్రకటనలో తెలిపారు.

# కార్యకర్తలే టిడిపి బలం,బలగం

– రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్



టి.నర్సాపురం,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో కార్యకర్తల కష్టం మరువ లేనిదని, కేవలం కార్యకర్తల వల్లే పార్టీ నిలబడుతుందని,మీ కష్టం వృధా కాకుండా తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు మీ సేవలను ఎప్పుడూ మర్చిపోరని అన్నారు. త్వరలో పార్టీ కోసం కష్టపడి పని చేసే వారిలో కొంతమందికి నామినేటి పదవులు అలంకరిస్తారని మిగిలిన వారికి కూడా పార్టీలో ఒక గుర్తింపు తీసుకు వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిలు జయ్యవరపు శ్రీరామమూర్తి,శీలం వెంకటేశ్వరరావు,కొండపల్లి రవి,ఆచంట అనిల్ కుమార్,బంతు సత్యనారాయణ, పిన్నమనేని మధు,కాశనేని వెంకట్రావు, మండం ఆదిత్య కుమార్,సందెపూడి సాయి,వెలిది నాగబాబు, గండబోయిన శీను,తోటలక్ష్మీనారాయణ,అద్దంకి జగ్గారావు,పెద్దిన సత్యనారాయణ,కొల్లి రమేష్,గంట సతీష్ వాసిరెడ్డి రామ్మోహన్,లింగారెడ్డి నాగేశ్వరరావు,చీలక బాలయ్య తో పాటు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

**– ఎంపి ఫోటో లేకపోవడంతో గందరగోళం** – ధూషణపర్వం –కాగా 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్ళ మధ్య మాటల యుద్ధం. జరిగింది. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఫోటో లేకపోవడంతో వారి అభిమానులు మండల ప్రెసిడెంట్ నాయుడు రామకృష్ణ గౌడ్ చేసిన పనిని తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై మండల అధ్యక్షులుని మహేష్ అభిమాని అసభ్యకరమైన పదాలతో అవమానించారని బహిరంగంగా చెప్పుకున్నారు. ఇది తగదని నాయుడు రామకృష్ణ పై మహేష్ అభిమానులు మండిి పడ్డారు. సుమారు 40 నిమిషాల పాటు జరిగిన ఈ మాటల యుద్ధం ఆఖరికి ఫ్లెక్సీలో ఎంపీ ఫోటో లేకపోవటం నేను గమనించలేదని,తప్పు జరిగిందని రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఆ ఫ్లెక్సీని తీసి పక్కన పెట్టడంతో గొడవ సద్దుమణిగింది.

## ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నాగరాణి



భీమవరం,మేజర్న్యూస్: భీమవరంపి.పి రోడ్డులోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్లో ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ లను భద్రపరిచిన గోడౌన్ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం తనిఖీ చేశారు. గోడౌన్కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం,వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ జరిగింది. ఈ సందర్భంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ఎలక్షన్ సూపరింటెండెంట్ మల్రాపు సన్యాసిరావు,బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఎం.రతన్ రాజు,టిడిపి పార్టీ ప్రతినిధి మరపట్ల శ్యాంబాబు,సిపిఎం పార్టీ ప్రతినిధులు జె ఎన్ వి గోపాలం, బి.వాసుదేవరావు, జనసేన పార్టీ ప్రతినిధి బి.జయ శివ,తదితరులు ఉన్నారు

## ఈవిఎం గోడౌన్ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఏలూరు,మేజర్న్యూస్ : జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి కె.వెట్రి సెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఏలూరు కలెక్టరేట్ లో ఉన్న ఈవిఎం గోడౌన్ను శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్లో భద్రపరచిన ఈవిఎం యంత్రాలు బి.యులు,సియులు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షుణంగా పరిశీలన చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఏ.రతన్ కాంత్(బిఎస్పి)నెరుసు నెలరాజు(బిజెపి), పి బి.శర్మ,(ఐ ఎన్ సి)వి .స్టాన్లీ బాబు(వై ఎస్ ఆర్ సిపి) కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది రాధా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ముగిసిన మార్కెట్ పాట



నరసాపురం,మేజర్న్యూస్ :పురపాలక సంఘమునకు సంబంధించి శనివారం 2025–26వ ఆర్థిక సంవత్సరమునకు గాను రోజువారి మార్కెట్ నందు కూరగాయలు, పండ్లు, కాయలు పురపాలక సంఘ పరిధిలో గల రోడ్డు మార్జినులందు,గొడ్ల కబేళా యందు ఫీజులు వసూలు చేసుకొను హక్కు చేపల మార్కెట్ తో సహా గుత్తకు ఇచ్చుటకు సీల్డ్ టెండర్/బహిరంగ వేలం (ప్రాతిపదికన (నాలుగవ పర్యాయము) కమీషనర్ ఎం అంజయ్య నిర్వహించారు.సీల్డ్ టెండర్ నందు నలుగురు పాటదారులు పాల్గొన్నారు.1) గంటా నాగ దుర్గా దేవి, రూ.30,00,000/- 2) చిట్టూరి రామక్రిష్ణ రూ.28,00,501/- లు,3) రమనపూడి వెంకట నాగేశ్వర ప్రసాద్ రూ.27,50,000/-లు 4) భూపతి సురేష్ బాబు రూ.26,00,000/- లు గా సీల్డ్ టెండర్ నందు కోడ్ చేశారు. హెచ్చుటెండర్ దారులైన గంటా నాగ దుర్గా దేవి రూ.30,00,000/- లను వారి పాటను సర్కారు వారి పాటగా నిర్ణయించి బహిరంగ వేలం నిర్వహించగా వేలము నందు గంటా నాగ దుర్గా దేవి రూ.30,06,000/- లుగా హెచ్చు పాటగా పాడియున్నారు. 2025–26 ఆర్ధిక సంవత్సరమునకు గాను గొడ్ల కబేళా యందు ఫీజులు వసూలు చేసుకును హక్కు సంబంధించి బహిరంగ వేలం నిర్వహించగా వేలం నందు (2) ఇద్దరు పాటదారులు పాల్గొనియున్నారు. వేలం పాట నందు1) కేసన సత్యనారాయణ రూ.14,450/-లు 2) యార్లగడ్డ రవి రూ.15,000/-లు హెచ్చు పాటలుగా పాడియున్నారు. హెచ్చుపాటదారులైన యార్లగడ్డ రవి రూ.15,000/-లు హెచ్చు పాటను కౌన్సిల్ వారి నిర్ణయము తీర్మానం కొరకు ఉంచారు.

## ప్రజా ప్రయోజన సేవల సిబ్బందికి శిక్షణ

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి యం.సునీల్ కుమార్




ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి (యఫ్.ఎ.సి) యం. సునీల్ కుమార్ అధ్యక్షతన ఏలూరు పరిధిలోని పారా లీగల్ వాలంటీర్లకు, ప్రజా ప్రయోజన సేవల కార్యాలయ (పర్మినెంట్ లోక్ అదాలత్) సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఎం.సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజన సేవల కార్యాలయం పని విధానం, కేసులను ఏవిధంగా దాఖలు చేసుకోవాలనే అంశాలపైన అవగాహన కలిగించినట్లు, అలాగే పారా లీగల్ వాలంటీర్లు ప్రజల్లో చైతన్యం కలిగించి ప్రజాప్రయోజన సేవలు అనగా నీరు,రవాణ, పోస్టల్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, విద్య, వైద్య, రియల్ ఎస్టేట్, విద్యుత్తు మొదలైన విభాగాలలో సేవలు లోపమైన ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ ఆశ్రయించ వచ్చని ప్రజల్లో చైతన్యం కలిగించాలని, ఈ కార్యాలయం నందు దాఖలు చేసుకోవడానికి ఎటువంటి రుసుము చెల్లించవనసరం లేదని పూర్తి ఉచితంగా ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ సేవలు అంది స్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రయోజన సేవలో చైర్ పర్సన్ ఏ మేరీ గ్రేస్ కుమారి మాట్లాడుతూ 2023 నుండి ఈ కార్యాలయం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు నందు పనిచేస్తుందని నేటి వరకు ఈ కార్యాలయంలో 232 అర్జీలు దాఖలు చేయగా వీటిలో 20 కేసుల నందు తీర్పులు వెలువరించి రు.2,36,22,800లను కక్షి దారులకు పరిహారం గా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్),ఇన్ చార్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.కె.వి. బులి కృష్ణ పాల్గొన్నారు.

## రూ.76 లక్షలు గ్రావెల్ రోడ్ల పనులకు శ్రీకారం

– రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు,మేజర్న్యూస్: గత ప్రభుత్వంలో రైతుకు ఉపయోగపడే ఒక గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేయలేక పోయారని,తెలుగు దేశం హయాంలో వేసిన రోడ్లు తర్వాత మన ప్రజా ప్రభుత్వం మరల వేసుకుంటున్నామని మంత్రి రామానాయుడు అన్నారు.శనివారం పాలకొల్లు మండలం రూ 76 లక్షల రూపాయలతో భగ్గేశ్వరం గ్రామంలో బ్రిడ్జి వద్ద రెండు గ్రావెల్ రహదారులకు,లంకల కోడేరు గ్రామంలో వెలివెల బ్రిడ్జి వద్ద రెండు గ్రావెల్ రహదారులకు నిర్మాణాలకు శంఖుస్థాపనలు,శిలాఫలకాలను మంత్రిరామానాయుడు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని,లాభసాటి వ్యవసాయాన్ని అందించి రైతన్నలను ఆర్థికంగా ఎదగాలన్నదే మా ఆలోచన అన్నారు.రాష్ట్రం రూ 14 లక్షల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నను అసలు వడ్డీ కడుతూ ప్రజలపై భారం లేకుండా అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా పాలన చేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడే ఒక గ్రావెల్ రోడ్డును కూడా నిర్మించ లేకపోయారని,2014 –19 హయాంలో ఏర్పాటుచేసిన గ్రావెల్ రోడ్డు తరువాత మరల ఇప్పుడే నిర్మాణాలు చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని వీరికి తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని నిమ్మల రామానా యుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్, యంపిడివో యన్.యన్.ఉమామహేశ్వర రావు,డిఇలు సి.హెచ్. సత్యనారాయణ,సి.హెచ్. వెంకటనారాయణ, పి.శ్రీనివాస రావు,ఈవోపిఆర్డి టి.మూర్తి బాబు,గ్రామ సర్పంచి చొప్పుల రజని,తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు ప్రజల సమస్యలపై కలెక్టరేట్ వద్ద సిపిఎం ధర్నా




**ఏలూరు,మేజర్‌న్యూస్:** కొల్లేరును 5 నుండి 3వ కాంటూరుకు కుదించాలని, కొల్లేరు ప్రజలకు ఉపాధి కల్పించాలని, సొసైటీలు, జిరాయితీ భూములను పునరుద్ధరించాలని, మిగులు భూములు కొల్లేరు పేదలకు పంచాలని, కొల్లేరు గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏలూరులోని జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ కొల్లేరు ప్రజలకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, జి.వో. 120ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొల్లేరును 5వ కాంటూరు నుండి 3వ కాంటూరుకు కుదించాలని, కొల్లేరు ప్రజల వలసలను అరికట్టి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు, సొసైటీలు, జిరాయితీ భూములను పునరుద్ధరించాలని, మిగులు భూములు కొల్లేరు పేదలకు పంచాలన్నారు. కొల్లేరులో పెనుమాకలంక తదితర గ్రామాల్లో కరకట్టలు కట్టాలని, వరద నీరు గ్రామాలపైకి రాకుండా వరద నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. లింగరాజు, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరుపై అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని, ప్రధాని మోడీ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. రూరల్ మండల జడ్పీటీసీ మండల సరస్వతి కొండలరావు మాట్లాడుతూ కొల్లేరు ప్రజల సమస్యల పరిష్కారం కోసం జరిగే ఆందోళనకు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రజల భద్రతకు ప్రాధాన్యమిచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. త్వరలో ప్రభుత్వం అథారిటీ కమిటీ ఏర్పాటు చేస్తుందని, ఈ కమిటీ ప్రజల అభిప్రాయాలు సేకరిస్తుందని, దానికనుగుణంగా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.ఎన్.వి.డి ప్రసాద్, జిల్లా నాయకులు కె. లెనిన్, వివిధ కొల్లేరు గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 100 మంది పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసరాలు

– రిటైర్డ్ ఇరిగేషన్ ఉద్యోగి శ్రీనివాసరెడ్డి తనయుడు లోకేష్ రెడ్డి అందజేత



**ఏలూరు,మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్ రావు పిలుపునిచ్చారు , శనివారపుపేటకు చెందిన రిటైర్డ్ ఇరిగేషన్ ఉద్యోగి పైడిపాటి శ్రీనివాసరెడ్డి అతని కుమారుడు లోకేష్ రెడ్డి కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు. ఏడాదికి రూ.1కోటి 20 లక్షలు అందుకని కొలువుకు ఎంపిక అయ్యాడు బెంగళూరులోని టిసిఎస్ కంపెనీలో ఉద్యోగాన్ని సాధించాడు. కుమారుడికి ఉద్యోగం వచ్చిన సందర్భంగా తండ్రి విందు వినోదాలకు డబ్బును ఖర్చు చేయకుండా ఆ డబ్బును పేదల కోసం ఖర్చు చేయాలని నిర్ణయించి ఉగాది సందర్భంగా 100 మంది పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసరాలు అందించి తన సేవా నిరతిని చాటుకున్నారు, పంపిణీ కార్యక్రమానికి రాజనాల రామ్మోహన్రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి సేవా కార్యక్రమాలు చేయడం అంటే తనకు ఇష్టం అన్నారు తన తండ్రి స్ఫూర్తితో ప్రతి ఏడాది అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు పారిశుద్ధ్య కార్మికులు లేకుంటే సమాజం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు సాయి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నాకు ప్రాణ రక్షణ కల్పించాలి

– ఎస్సీ మహిళా సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి



**కైకలూరు,మేజర్ న్యూస్,** కైకలూరు పంచాయతీ సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ. కాంట్రాక్ట్ ఉద్యోగాలు టెండర్లు పద్ధతి ప్రకారం గానే జరిగినట్లు తక్కువ టెండర్‌కి ఎవరైతే వేశారో వారికి గవర్నమెంట్ రూల్ ప్రకారం ట్రెండర్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. పారిశుద్ధ్య కార్మికులను. కొందరు ఉద్దేశపూర్వకంగానే ఈ విషయాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తూ నాపై అసత్య ఆరోపణలు చేస్తూ నన్ను మానసికంగా వేధిస్తున్నారని ఆమె కన్నీటి పర్యం అయింది. ఎస్సీ మహిళా సర్పంచి అనే గౌరవం లేకుండా గత కొంతకాలంగా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావాలనే నా చెక్ పవర్ తీయించారు నేను ఏ పనులు చేసిన అడ్డంకులు సృష్టిస్తూ అవమాన పరుస్తూ నాకు విలువ లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. సర్పంచ్ పదవి చేపట్టిన మూడున్నర సంవత్సరాలు పరిపాలన బాగా జరిగిందని కూటమి ప్రభుత్వంలో చేరిన తరువాత పంచాయతీ ఈవోని పామర్రు నుండి ట్రాన్స్ఫర్ చేయించి కైకలూరు పంచాయతీకి తీసుకుని వచ్చారని అక్కడ నుండి పంచాయతీ ఈవో, ప్రజా ప్రతినిధి, పిఏ మరికొందరు కలిసి నాపై కుట్ర చేసి హతమార్చాలని ప్రయత్నిస్తున్నారని పంచాయతీ కార్యాలయానికి రావాలంటేనే భయపడాల్సి వస్తుందని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఒక మహిళగా నాకు ప్రాణ రక్షణ కల్పించాలని ఆమె వేడుకున్నది. స్థానిక శాసనసభ్యులు నాకు ప్రాణ రక్షణ కల్పించి నా కుటుంబాన్ని కాపాడాలని ఆమె వేడుకున్నారు.

# జిల్లా పోలీస్ శాఖకు 2 డ్రోన్లు ,100 సీసీ కెమెరాలు అందజేత

– గ్రోవెల్ ప్రాసెసర్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం వితరణ




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతో ముదినేపల్లి మండలం సింగరాయ పాలెం గ్రామంలో ఉన్న గ్రోవెల్ ప్రాసెసర్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం గ్రోవెల్ ప్రాసెసర్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ చింతపల్లి సుధీర్ ,పొట్లూరు శ్రీనివాస్ 2, డ్రోన్ల విలువ రూ.16,4,800ల రూ.8లక్షల85వేల విలువ కలిగిన 100 సీసీ కెమెరాలను శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరంలో అదనపు ఎస్పి ఎన్ సూర్య చంద్రరావుకి అందచేశారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్న క్రమంలో పోలీస్ విభాగాన్ని సాంకేతికంగా మరింత సమర్థవంతంగా మార్చేందుకు గ్రోవెల్ ప్రాసెసర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మరో కీలక అడుగు వేసింది. ఈ నేపథ్యం లో ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్.సూర్య చంద్రరావుకి 2 డ్రోన్లు ,100 సీసీ కెమెరాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రోవెల్ ప్రాసెసర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు హెచ్.ఆర్ ప్రతిమ, జనరల్ మేనేజర్ సిద్ది లింగేశ్వర్, ఫైనాన్స్ మేనేజర్ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు. అదనపు ఎస్పీ ఎం.సూర్యచంద్రరావు మాట్లాడుతూ, 'గ్రోవెల్ ప్రాసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అందిస్తున్న సహకారం పోలీస్ విభాగానికి ఎంతో సహాయపడుతుంది. ఈ సీసీ కెమెరాల వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన రక్షణ కల్పించేందుకు మా పోలీసులు మరింత సమర్థంగా పనిచేయగలరు' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,ఐ.టి కోర్ ఆర్.ఎస్. ఐ నరేంద్ర, పోలీసు అధికారులు, గ్రోవెల్ ప్రాసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అని చాటి చెప్పిన ఎన్‌టిఆర్





**ఏలూరు,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అధ్యక్షతన 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని నినాదంతో అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ప్రజలు కోసం ఎక్కువగా పాటుపడింది ఒక్క తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బాగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,నగర మేయర్ నూరజహాన్ బేగం,ఉప్పాల జగదీష్ బాబు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ,ఘంటా ప్రసాద్,దాసరి ఆంజనేయులు, ఏలూరు నియోజకవర్గం పరిశీలకులు ఎస్‌కె మీరా సాహెబ్,శ్రీ శర్మ,మధ్యానపు బలరాం,కరణం పెద్దిరాజు, దూసంపూడి పుల్లయ్య, చలసాని కృష్ణ చైతన్య, నాయుడు,కడియాల విజయలక్ష్మి, పెద్దిబోయిన శివ ప్రసాద్, రెడ్డి నాగరాజు,కొల్లేపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కార్యాలయంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు శాంతినగర్‌లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏలూరు జిల్లా పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువనేత మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నట్లు ఎంపి పేర్కొన్నారు. కార్యక్రమ ంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముమ్మడి చింతయ్య, పుప్పాల హరీష్,పూజారి నిరంజన్, కిలారపు జగదీష్, కాట్రు బాలకృష్ణ (బాలు), ఆలూరి రమేష్, శాఖమూడి మహేష్, జడ్పీ విశ్రాంత సీఈవో కుమారస్వామి, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఉగాది,రంజాన్ వేడుకలు





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక చింతలపూడి శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం ఉగాది,రంజాన్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక లోక్ అదాలత్‌సభ్యులు,సీనియర్ సిటిజన్ మహమ్మద్ అక్బర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సర్వమతం సహనాన్ని, సర్వమత గౌరవాన్ని పాటించడం నేర్పుతున్న శ్రీ చైతన్య యాజమాన్యాన్ని ప్రశంసించారు. భావిభారత బాల పౌరుల్లో జాతీయత భావాన్ని, సర్వమత సమైక్యత భావాన్ని, క్రమశిక్షణను,విజ్ఞానాన్ని పెంపొందించుచు ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న శ్రీ చైతన్య కొనియాడ తగినది అన్నారు.నమాజ్ చేసే విధానాన్ని చేసి చూపించారు ఉగాది పచ్చడి ప్రత్యేకత, ఉగాది పండగ విశిష్టతను ప్రిన్సిపాల్ టి సురేష్ వివరించారు. ఉగాది పండుగకు గల ప్రాముఖ్యతను ఆయన తెలిపారు షడ్రు చుల సమ్మేళనమే జీవితమని ఆయన తెలిపారు. విద్యార్థులందరూ సద్బుద్ధితో, సత్ప్రవర్తనతో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ఉదయ భాస్కర్,కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సురేష్ ఏ.ఓ.రవీంద్రా, డీన్ మధు బాబు,ఇంచార్జ్ టీచర్స్‌రూనీ ,రాజేశ్వరి, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శనీయులు అన్న ఎన్‌టిఆర్





**– రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి రామానాయుడు**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో అధికారంలోకి తీసుకువచ్చిన స్వర్గీయ నందమూరి తారక రామారావు దేశానికే ఆదర్శనీయులు అని మంత్రి రామానాయుడు అన్నారు. శనివారం స్థానిక గాంధీ బొమ్మల సెంటరులో స్వర్గీయ యన్టీ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పార్టీ జెండాను మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు. ప్రభుత్వం హాస్పిటల్‌లో రోగులకు, సిబ్బందికి పండ్లు, రొట్టెలు,పాలు మంత్రి రామానాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి సంక్రాంతి, క్రిస్టమస్,రంజాన్ ఎంత పెద్ద పండుగలో అదే స్థాయిలో తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం పండుగ వేడుకలు రాష్ట్రంతో పాటు మన తెలుగువారు ఉన్నచోట కూడా ఘనంగా జరుగుతు న్నాయని అన్నారు. ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకుని చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు,సంస్కరణలతో మంచి ప్రజాపాలన సాగిస్తున్నారని అన్నారు. చరిత్రలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిపోయేలా అమరావతి రాజధాని,పోలవరం ప్రాజెక్టు పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు చంద్రబాబు కల్పించనున్నారని అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని,రాష్ట్ర యువతీ యువకుల భవిష్యత్తు కోసం నిరంతరం ఆలోచనలు చేసే వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,హాస్పిటల్ సూపర్నెం టు డా.ఓ రవికుమార్, వైద్యాధికారులు,నాయకులు గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చేట్టి బాబు,ఉన్నమట్ల కబర్ది,కోడి విజయ భాస్కర్, జక్కంపూడి కుమార్,కర్నేని రోజారమణి,కర్నేని గౌరునాయుడు, మామిడిశెట్టి పెద్దిరాజు, పాలవలస తులసీరావు, ధనాని సూర్యప్రకాష్, బందెల భాస్కరరావు,పాముల రజినీకుమార్,షేక్ శిలార్, సల్మాన్ భాజీ, మల్లంపల్లి పకీరుబాబు,వట్టం గణేష్, బోనం నాని,చినమిల్లి గణపతిరావు,అందే కోటివీరభద్రం,పితల శ్రీనివాసు,హాస్పిటల్ సిబ్బంది, రోగులు వారి బంధువులు, టిడిపి,బిజెపి,జనసేన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పీఠాన్ని వణికించిన నేత ఎన్టీఆర్

**– ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**– నూజివీడులో ఎన్టీఆర్ విగ్రహాలు ఆవిష్కరణ**



**నూజివీడు, మేజర్ న్యూస్ :** తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో టిడిపిని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలక పగ్గాలు చేపట్టి ఢిల్లీ గద్దె ను సైతం వణికించిన నాయకుడు నందమూరి తారక రామారావు అని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు ప్రార్ధసారథి అన్నారు నూజివీడు ఆర్ఆర్ పేటలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే రాష్ట్రంలో పాలక పగ్గాలను చేపట్టి సంక్షేమ పథకాల అమలును ఎలా చేయాలో చేసి చూపి జాతీయ రాజకీయాలను సైతం ప్రభావితం చేసిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు ఆయన ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం నేటికీ ఆయన్ని గుర్తుకు తీసుకువస్తుందన్నారు. ఆయన తరువాత రాష్ట్ర పాలక పగ్గాలను చేపట్టిన చంద్రబాబు తన మార్క్ రాజకీయాన్ని చూపుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనించేలా చేశారన్నారు ఐటి రంగంలో ఆంధ్ర రాష్ట్రాన్ని రాజధానిగా మార్చిన ఘనత ఉమ్మడి అ రాష్ట్రంలో అందరూ చూశారన్నారు. తాత ఎన్టీఆర్ తండ్రి చంద్రబాబు రాజకీయ వారసత్వ బాటలో నడుస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ఐటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ లను స్థాపించే విధంగా ముందుకు సాగుతున్నారు అన్నారు ఏ రాజకీయ పార్టీలో అయినా అగ్రస్థానంలో ఉన్న నాయకుల తరువాత ఎవరు వస్తారు అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుందని టిడిపిలో మాత్రం ఆ ప్రశ్నకి ఆస్కారం లేదన్నారు టిడిపి యువ నాయకులు నారా లోకేష్ యువ గళంతో తన విజన్ ఏమిటో ముందే చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ రావు మాజీ శాసనసభ్యులు ఘంట మురళి తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన టెక్నాలజీతో అల్లికలు చేపట్టాలి

**నాణ్యతతో తయారు చేస్తే మంచి గుర్తింపు**

**నర్సాపురం లేసు అల్లికలకు అనేక దేశాల్లో ఆదరణ**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**






**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :**లేసు అల్లికలు ప్రపంచంలోనే మేటిగా నిలిచేలా మంచినాణ్యతతో తయారుచేస్తే, మెరుగైన మార్కెటింగ్ లభిస్తుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.శనివారం మండలం లోని రుస్తుం బాధ గ్రామంలోని లేస్ పార్కును జిల్లా కలెక్టర్ నాగరాణి సందర్శించారు. ఎగుమతులు, దిగుమతులు కార్యకలాపాలు నిర్వహించే బాంబే ఎగ్జిమ్ బ్యాంకు సౌజన్యంతో లేస్ అల్లికదారులకు మెరుగైన శిక్షణను కల్పించి, శిక్షణను పూర్తి చేసుకున్నవారికి సర్టిఫికెట్లు అందించే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత లేస్ పార్క్ నందు ఏర్పాటుచేసిన లేసు అల్లికలలో నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. శనివారం నుండి ప్రారంభించిన తొలి బ్యాచ్‌లో 20 మంది మహిళలకు లేసు అల్లికలలో శిక్షణను ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎగ్జిమ్ బ్యాంక్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన అవుట్ రీచ్ – కమ్ – కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం కార్యక్రమానికి హాజరై ఇప్పటికే లేసు అల్లికల నందు శిక్షణ పొందిన మహిళలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యము ఉపయోగించే వస్తువులను లేసు ఉత్పత్తులతో తయారు చేస్తే మార్కెటింగ్ బాగుంటుందని సూచించారు. ఎక్కడో బాంబేలో ఉండే ఎగ్జిమ్ బ్యాంక్ నరసాపురం లోని మన లేసు ఉత్పత్తులను ఎంపిక చేసుకొని శిక్షణ, మార్కెటింగ్ అందించడానికి ముందుకు రావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. నరసాపురం లేసుకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చే జిఐ గుర్తింపు సర్టిఫికెట్ను పొందడం జరిగిందన్నారు. గుర్తింపుకు కొదవలేదని అయితే నాణ్యతతో కూడిన నిత్యవసర వస్తువుల వినియోగ అల్లికలకు మంచి మార్కెటింగ్ ఉంటుందని, తద్వారా మంచి ఆదాయం కూడా లభిస్తుంది అన్నారు. ఆధునిక టెక్నాలజీతో ఇప్పటివరకు మీరందరూ శిక్షణను తీసుకున్నారని, అల్లికకు రంగు దారాల ఎంపికలో నైపుణ్యం చూపించాలన్నారు. జిల్లా యంత్రాంగం పరంగా మీకు అవసరమైన సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.అనంతరంశిక్షణ పూర్తి చేసుకున్న లేసు అల్లికదారులకు సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, లప్పీ హుడ్స్ డిపిఎం లేస్ పార్క్ మేనేజర్ ఎస్.కుసుమకుమారి, ఎగ్జిమ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ ధర్మేంద్ర సచాన్, చీఫ్ మేనేజర్ కౌశలాల్ గిరి, ఏటిడీసీ ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మి, సర్పంచ్ బందెల .భారతి, తదితరులు పాల్గొన్నారు.

## 'జాతీయ యువ పార్లమెంటు'లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన స్వర్ణాంధ్ర విద్యార్థులు



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్:** ఇటీవల గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహించిన జాతీయ యువ పార్లమెంట్ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యా సంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న బొడ్డు హిందు, కోడూరి అఖిల ఒక దేశం– ఒకే ఎన్నిక అనే అంశంపై అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన 2025 వికసిత్ భారత్ యువ పార్లమెంటు సదస్సులో వీరు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కేవి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ శ్రీహరిలు మాట్లాడుతూ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, ఎన్ఎస్–ఎస్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ గోపీచంద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విస్సా మాణిక్యాలరావు,ఎంవి కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా టిడిపి



**– ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్**

**చింతలపూడి,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 43,వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అభిమానులు లింగపాలెం చింతలపూడి మండలంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబా పూలే వంటి మహాశయుల స్ఫూర్తిగా 1982లో ఇదే రోజున ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ప్రకటించారని అన్నారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని ప్రజలకు సేవ చేయడం అని దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన ఎన్టీఆర్ నేర్పారని ఎమ్మెల్యే కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్ళాలి అంటూ ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారని పేర్కొన్నారు. ఆరోజు నుంచి ఈరోజు వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో టీడీపీ నిమగ్నమై ఉందని రోషన్ కుమార్ పేర్కొన్నారు. ఇక ముందు కూడా టీడీపీ ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఎన్‌టిఆర్‌కు ఘన నివాళులు : మాల కార్పొరేషన్ డైరెక్టర్ 'దాసరి'



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక 5వ డివిజన్లో శనివారం ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ య్య(చంటి) ఆదేశానుసారం తెలుగ ుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినో త్సవ కార్యక్రమం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో శాస్త్రి కాలనీ, చెంచు కాలనీ, రిక్షా కాలనీల వద్ద ఎన్టీఆర్ విగ్రహం వద్దగల జండా స్తూపం వద్ద పార్టీ జెండాను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండాను ఎగరవేశారు.

అనంతరం దాసరి మాట్లాడుతూ సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు సిద్ధాంతంతో పార్టీని 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారు ఆనాటి నుండి నేటి వరకు కార్యకర్తలే పార్టీకి ఎనలేని బలమని ప్రజలకు సేవ చేయడమే భాగ్యంగా పనిచేస్తున్న కార్యకర్తలను చూసి అభినందిస్తున్నానని,సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం లో పనిచేయటానికి గర్వపడుతున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో పెదకం శెట్టి దాలిరాజు,వర్రా రాంబాబు, ప్రసాద్, ఎం.గంగాధర్ రావు, కృష్ణ ,కెవిటల్, ఎ.ప్రసాద్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.